# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 05-07-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మధ్యాహ్నం రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థపై సమీక్ష నిర్వహిస్తారు.**
2. **వాణిజ్య, ఉద్యాన పంటలకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.**
3. **కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేశామని పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ తెలిపారు.**
4. **నెల్లూరులోని స్వర్ణాల చెరువులో రేపటి నుంచి రొట్టెల పండుగ ప్రారంభమవుతుంది.**
5. **రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహిస్తున్నారు.**

==========================

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు జిల్లాలోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమంపై పార్టీ కీలక నాయకులతో ఈ ఉదయం సమావేశం అయ్యారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ మధ్యాహ్నం రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థపై సమీక్ష చేస్తారు. అనంతరం హంద్రీనీవా సుజల స్రవంతిపై సమీక్ష నిర్వహిస్తారు.

--------------------------

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు 4.1' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా అనంతపురం, శ్రీకాకుళం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలతో పాటు ఆయా నియోజకవర్గాలు, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషి వంటి అంశాలను మంత్రులు వివరిస్తున్నారు. కర్నూలులో నిన్న జరిగిన కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేశామని మంత్రి తెలుపుతూ...

వాయిస్ .. 36 సెకన్లు

--------------------------

కంపోస్ట్ నేచురల్ గ్యాస్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు సూచించారు. శ్రీకాకుళంలో 80 అడుగుల రహదారిలో పౌర సరఫరాల సంస్థ పెట్రోల్ బంకులో కంపోస్ట్ నేచురల్ గ్యాస్ ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి ఈరోజు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సీఎన్జీ వల్ల కాలుష్యం ఉండదని పేర్కొన్నారు. గ్యాస్ వాహనాలకు ఫిల్ చేసే ముందు, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

-----------------------------

నెల్లూరులోని స్వర్ణాల చెరువులో రేపటి నుంచి నిర్వహించే రొట్టెల పండుగ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. రొట్టెల పండుగ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లును ఎస్పీ జి.కృష్ణ కాంత్‌తో కలిసి ఆయన ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వాహనాల పార్కింగ్ కోసం 12 ప్రాంతాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సీ.సీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలిస్తున్నట్లు వివరించారు. అధికారుల సూచనలను భక్తులు పాటించాలని ఆయన పేర్కొన్నారు.

-----------------------------

విజయవాడ, గుంటూరు పాస్ పోర్ట్ కార్యాలయాలకు అవార్డులు రావడం సంతోషంగా ఉందని విజయవాడ ప్రాంత పాస్‌పోర్ట్ అధికారి కె. శివ హర్ష తెలిపారు. విజయవాడలో ఈరోజు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రైల్వే డివిజన్ మేనేజర్ నరేంద్ర ఆనంద రావు పాటిల్‌తో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివహర్ష మాట్లాడుతూ....

వాయిస్..35 సెకన్లు

-----------------------------

రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహిస్తున్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలలో కక్షిదారులు కోర్టులకు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకుంటున్నారు. ఇందులో భాగంగా ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీదేవి పాల్గొన్నారు.

-----------------------------

తెలుగు సాహితీ ప్రపంచంలో వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ప్రముఖ రచయిత రావూరి భరద్వాజ జయంతి ఈ రోజు. 1927 వ సంవత్సరం జూలై 5వ తేదీన గుంటూరు జిల్లా తాడికొండ గ్రామంలో జన్మించిన ఆయన కథా రచయితగా ...., రేడియో ప్రయోక్తగా పేరు తెచ్చుకున్నారు. హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంలో 1959వ సంవత్సరంలో చేరి ప్రసంగ కార్యక్రమాల ప్రయోక్తగా పదవీ విరమణ చేశారు. ఆయన తన రచనలలో నిజమైన పల్లె వాతావరణాన్ని ప్రతిబింబింప జేశారు. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత నవల “పాకుడు రాళ్ళు” కు భారత దేశ అత్యున్నత “జ్ఞానపీఠ్” సాహితీ పురస్కారం లభించింది. రావూరి భరద్వాజ 2013వ సంవత్సరం అక్టోబర్ 18 వ తేదీన తుది శ్వాస విడిచారు.

-----------------------------

వాణిజ్య, ఉద్యాన పంటలకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో నిన్న పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

చిత్తూరు జిల్లాలో మామిడి రైతులను ఆదుకునేందుకు కిలోకు 4 రూపాయల ప్రోత్సాహాన్ని ప్రభుత్వం ప్రకటించిందని మంత్రి తెలుపుతూ..

వాయిస్...35 సెకన్లు

---------------------------

ఖరీఫ్ పంటలకు అవసరమైన ఎరువుల కొరత ఉందనే ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని వ్యవసాయశాఖ సంచాలకులు డిల్లీరావు కోరారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎరువుల సంస్థల ప్రతినిధులు, డీలర్లతో ఆయన నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 8 లక్షల 73 వేల టన్నుల ఎరువుల లభ్యత ఉండగా, యూరియా 3 లక్షల 12 వేల టన్నులు ఉన్నాయని తెలిపారు. దళారులు కృత్రిమ కొరత సృష్టించినా, నిర్ణీత ధర కన్నా అధికంగా అమ్మినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

---------------------------

రాష్ట్రంలోని పశువైద్యశాలలు, ఏరియా వెటర్నరీ ఆసుపత్రులు, పాలీ క్లినిక్స్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులలో రేపు ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా ఉచితంగా యాంటీరేబిస్ టీకాలు వేయనున్నట్లు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ టి.దామోదర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీటికోసం 75 లక్షల రూపాయలతో 5 లక్షల 37 వేల టీకాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితిపై అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎల్.నారాయణ ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...27 సెకన్లు

---------------------------

ఇంగ్లాండ్ దేశంలోని బర్మింగ్‌హామ్‌లో భారత్ ఇంగ్లాడ్ మధ్య రెండో టెస్టు జరుగుతోంది. మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లాడ్ 407 పరుగులకు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ నిన్న మూడో రోజు ఆట ముగిసేసరికి 64 పరుగులకు ఒక వికెట్ నష్టపోయింది. ఇండియా 244 పరుగుల ఆధిక్యంలో ఉండగా ఇంకా రెండు రోజుల ఆట మిగిలి ఉంది.

---------------------------

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల ప్రాజెక్టు నుంచి లక్షా 20 వేల 419 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి వరద వచ్చి చేరుతోంది. దీంతో శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 67 వేల 9 క్యూసెక్కులుగా ఉంది. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35 వేల 315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31 వేల 704 క్యూసెక్కులు విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 876.90 అడుగులుగా ఉందని అధికారులు తెలిపారు.

=====================